www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం
31 మే 2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# జీడీపీ 7.4 శాతం
# రయ్ రయ్!

- నాలుగో త్రైమాసికం వృద్ధి రేటు
- అంచనాలను మించిన పెరుగుదల




**న్యూ ఢిల్లీ :** ప్రపంచ వ్యాప్త అనిశ్చితుల ప్రభావం భారత్ వృద్ధిపై ఏ మాత్రం లేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలతో దేశ ఆర్థిక వృద్ధి దూసుకు వెళుతూనే ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ మార్చి త్రైమాసిక జీడీపీ వృద్ధి 7.4గా స్పష్టం చేసింది. శుక్రవారం వృద్ధిరేటు గణాంకాలను విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్ ముందంజలో ఉంది. జనవరి–మార్చి క్యూ 4 ఎఫ్ వై 2025 త్రైమాసికంలో 7.4 శాతం వృద్ధి నమోదైంది. అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6.5 శాతం స్థిరంగా తేల్చింది. నివేదిక ప్రకారం దేశీయ డిమాండ్, పెట్టుబడులు, వ్యవసాయ ఉత్పత్తులు పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థను బలంగా మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 9.4శాతం, సేవల రంగం 8.9 శాతం, రియల్ రంగం7.2 శాతం వృద్ధిని సాధించాయి. 2024 అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6.4 శాతంగా నమోదైంది. జనవరి–మార్చి త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయంలో 1.8 శాతం తగ్గుదల నమోదైంది. ట్రంప్ ఉగిసలాట సుంకాల ప్రకటనల వల్ల కొన్ని సంస్థలు భారత్ లో పెట్టుబడులను ఆలస్యం చేసినప్పటికీ రానున్న రోజుల్లో మూలధన వ్యయం 9.4 శాతానికి పెరిగే అవకాశం ఉంది.

## వృద్ధిరేటు రంగాల వారీగా..

నిర్మాణ రంగం 9.4 శాతం, ప్రజా సేవలు 8.9 శాతం, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ 7.2, ట్రేడ్, హోటల్ 6.1, ఎలక్ట్రిసిటీ 5.9, ఎగ్రికల్చర్ 4.6, మ్యాన్యూఫ్యాక్చరింగ్ 4.5, మైనింగ్ 2.7శాతం. కాగా గత ఐదు సంవత్సరాలుగా 2021లో 9.7 శాతం, 2022లో 7 శాం, 2023లో 8.2 శాతం, 2024లో 6.5 శాతం జీడీపీ వృద్ధిరేటు నమోదైంది. అదే సమయంలో 2025 నాలుగు త్రైమాసికాల్లో వరుసగా 6.50, 5.60, 6.20, 7.40 శాతం వృద్ధి రేటు నమోదైంది. కాగా జీడీపీపై భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ మాట్లాడుతూ.. 2024–25లో 6.5 వృద్ధి లక్ష్యాన్ని సాధించాలంటే నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంటుందన్నారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళా ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇచ్చిందని చెప్పారు.

2
కలంజ్యోతి
శనివారం 31.05.2025 General News

# ప్రభుత్వ పాఠశాలలే ముద్దు



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండంలోని బోజేర్వు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచా లని ప్రభుత్వ ఆదేశాల మేపీ ఎంపీ యూపీఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయ బృందం అడ్మిషన్లను ఆహ్వానిస్తూ పాఠశాల ప్రత్యేకతలను గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ఎంఏ, పీహెచ్ డీ, బీఈడీ వంటి చదువులు చదివిన, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్య బోధించనున్నట్లు వివరించారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ, ప్రభుత్వం తరపున ఉచిత పుస్తకాలు, దాతల సహాయంతో నోటు బుక్స్, స్కూల్ యూని ఫామ్ బ్యాగు వంటివి ఉచితంగా ఇవ్వనున్నట్లు వివరించారు. పుష్టికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా మనసుకు అర్థమయ్యే విధంగా తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియంలో విద్య బోధించనున్నట్లు వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి డబ్బును ఆదా చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్ కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుసుమ సతీష్, పేరెంట్స్ కమిటీ సభ్యులు నూకల కృష్ణయాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, పరమేశ్వర్, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంజన్న ఆలయ హుండీ లెక్కింపు





**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ శ్రీకాంత్ రావ్ ఆధ్వర్యములో శుక్రవారం శ్రీలలిత సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు లెక్కించారు. ఈ మేరకు 24 రోజులకు హుండీ ఆదాయం రూ.1,00,95,392 సమకూరినట్లు తెలిపారు. విదేశీ 44 నోట్లు, హుండీలలో వచ్చిన మిశ్రమ బంగారం, వెండి తిరిగి బ్యాగులో షీల్ వేసి హుండీలో భద్రపరిచినట్లు వివరించారు.. ఈ హుండీ లెక్కింపు జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమొగిలి పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు రామకృష్ణ , స్థానాచార్య కపిందర్ స్వామి, ఆలయ పర్యవేక్షలు డి.సునీల్ కుమార్, ఎన్. చంద్రశేఖర్, అశోక్ కుమార్, జి. హరిహరనాథ్ , ఆలయ సిబ్బంది, ఏఎస్ఐ శ్రీనివాస్, హోంగార్డ్స్, సెక్యూరిటీ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రామన్నపేట గ్రామంలో శుక్రవారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వృద్ధులు, పొగాకు తాగేవారు, అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం గ్రామస్తులకు టీబీ వ్యాధి పై అవగాహన కల్పించారు.



## మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, నిర్మల్ :** రైతాంగానికి చేయూతనిచ్చేలా 14 పంటల దిగుబడులపై కనీస మద్దతు ధర పెంచి రైతుల మొహాల్లో సంతోషాన్ని తెచ్చారంటూ ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. రైతన్నల సంక్షేమం కోసం మోదీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మద్దతు ధరను పెంచటం వల్ల రైతన్నల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నగారి భూమయ్య, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మెడిసెమ్మె రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, ఆడెపు సుధాకర్, కొండాజి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## కూలీల సమస్యల పరిష్కారానికి ధర్నా

**కలంజ్యోతి, నిర్మల్ :** ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కూలీ రోజుకు రూ.600లకు పెంచాలన్నారు. సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ పనుల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బర్కుంట గంగారాం, తిమ్మాపురం ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులకు ఆశీర్వాదం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వధూవరులను కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. అమీనాబాద్ గ్రామ మాజీ వార్డు సభ్యులు రజిత సదయ్య దంపతుల కుమార్తె సౌమికవిష్ణువర్ధన్ వివాహ వేడుక నెక్కొండ మండలంలోని సుమంగలి ఫంక్షన్ హాల్ లో జరుగగా.. వివాహ వేడుకకి హాజరైన కాంగ్రెస్ నాయకులు నవ దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధేన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నాయకులు మాజీ వార్డు సభ్యులు బరిగెల సారయ్య, ఐత తిరుపతి, ఆకులపెల్లి భిక్షపతి, జన్ను స్వామి, సౌరబ్ రాకేష్, ఐత రాంమోహన్, బరిగెల మహేష్, ఆకులపెల్లి రవికుమార్, బరిగెల రవి, రాకేష్, రాజేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన టిప్పర్
### ఇద్దరి కి తీవ్ర గాయాలు

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని నూకపెల్లి వీఆర్క్ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న వారిని టిప్పర్ ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

కలంజ్యోతి 3
శనివారం 31.05.2025 General News

# అక్రమ కేసులు సహించబోం

## ప్రజా పోరాటాలు చేస్తున్నందుకేనా అక్రమ కేసులు..? : బీఎస్పీ



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** బీఎస్పీ పార్టీ నాయకులపై అక్రమ కేసులు సహించబోమని ఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కళ్యాణ్, అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, జిల్లా అధ్యక్షుడు బోనాసి రాం చందర్ అన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక దేవకీ ఫంక్షన్ హాల్ లో మీడియాతో మాట్లాడారు. నాగర్ కర్నూల్ మండలం, తూడుకుర్తి గ్రామంలో జరిగిన ఒక సంఘటన ఆధారంగా బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీరాజ్ పై అక్రమ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అక్రమ కేసులకు బీఎస్పీ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ ఎంఎల్ఏ ఎంజేఆర్ పై స్థానికంగా బీఎస్పీ పార్టీ వీరోచిత పోరాటం చేసిందని, ఆ చరిత్రను యాది మరువొద్దనీ అన్నారు. ప్రజా పోరాటాలు బీఎస్పీ పార్టీ చేస్తే, లాభం కాంగ్రెస్ పార్టీకి జరిగిందన్నారు. బీఎస్పీ పార్టీ తిరిగి కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ ఇస్తే ఏ విధంగా ఉంటుందో కూడా చూడాలని సవాల్ విసిరారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీలో మాజీ ఎంఎల్ఏలు శుభ, అశుభ కార్యాలకు పరిమితమైతే ప్రజా పోరాటాలు బీఎస్పీ పార్టీ మాత్రమే చేస్తున్నదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తన కుటుంబానికి చెందిన మహిళను కొడితే ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టినా ఆయనపై ఎలాంటి చర్యలు పోలీసులు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఒక న్యాయం బీఎస్పీ పార్టీ నా యకులకు మరో న్యాయమా అనీ దుయ్యబట్టారు. అక్రమ కేసులను అడ్డుపెట్టి బీఎస్పీ పార్టీ పోరాటాలను, ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఈసీ మెంబర్ పృధ్వీ రాజ్ మాట్లాడుతూ మహిళను బూచిగా చూపి తన పైన అక్రమ కేసు నమోదు చేశారన్నారు. నాకు పడనీ వారు మహిళను తీసుకుని వచ్చి దొంగతనం కేసో, మర్డర్ కేసో పెడితే కూడా పోలీసులు ఎలాంటి ముందస్తు విచారణ లేకుండా కేసులు నమోదు చేస్తారా అనీ అడిగారు..? ఎవరి మాటలో పట్టుకుని తనపై అక్రమ కేసు నమోదు చేయడం అంటే చట్టాలను అపహస్యం చేయడమే అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీల హామలు కోసం నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటానని తెలిపారు. తడిసిన ధాన్యం కొనబోమని, మున్సిపాలిటీ అవినీతి విషయంలో పేదల డబ్బాల విషయంలో ముందుండి కొట్లాడుతున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా కసి తీర్చుకుంటుందా? అనీ విమర్శించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి ఐఏఎస్ అలుగు వర్షిణీ ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ కోశాధికారి భాస్కర్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాల నాగులు, నాయకులు గుంత భాస్కర్, రాంచం దర్, నాగరాజు, బాలయ్య, వెంకటేష్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబాలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :**
తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడిపాడి తెలంగాణ రావడంలో కీలకపాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అన్వోజు వెం కటేష్ అన్నారు. హైదరాబాదులో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైనా ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ.. తెలంగాణలో కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్బాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందన్నారు. పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు.







**తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం.** రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న, ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోంద్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్, సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు, కోల వెంకట్, సన్నీ సందీప్, సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్య నారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్, గంగాధర్ నాయక్, పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, డొంగ్రి సంతోష్, గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్ ఎన్నికయ్యారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు.అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి స్థలం విరాళం

**కలంజ్యోతి, నాగారం :** నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం అవసరం ఉండగా ప్రభుత్వం అట్టి భవన నిర్మాణం మంజూరు చేసింది. కానీ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఉపకేంద్ర భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పాక లింగమల్లు వారి తల్లితండ్రులు కీర్తిశేషులు పాక సోమక్క,గట్టయ్య జ్ఞాపకార్థంతో రెండు గుంటల (2 గుంటలు) నివాస స్థలం విరాళంగా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఇచ్చి పెద్దమనసు చాటుకున్నారు. ఈ విరాళ పత్రాన్ని గ్రామ కార్యదర్శి కొమ్ము అరుణ్ కుమార్ కి పాక లింగమల్లు పెద్దమనుషుల సమక్షంలో అందజేశారు. అనంతరం గ్రామస్తులు పాక లింగమల్లును అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గైగుల్ల లింగయ్య, కొండ మల్లేష్, బెల్లి సైదులు, యారాల నర్సిరెడ్డి, మల్లయ్య, వెంకన్న, అంజయ్య, కలింగారెడ్డి, కృష్ణమూర్తి, ఉప్పలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# లేటెస్ట్ లుక్స్ లో అదుర్స్..

'గంగోత్రి' సినిమాతో చైల్డ్ ఆర్టిస్టుగా తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన కావ్య కళ్యాణ్ రామ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది. తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తోంది ఈ చిన్నది. అలా 'మసూద' సినిమాతో హీరోయిన్‌గా మారి తొలి చిత్రంతోనే ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది. ఆ తర్వాత వేణు దర్శకత్వంలో 'బలగం' సినిమాలో నటించింది. ఈ మూవీతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత ఆమె చేసిన 'ఉస్తాద్' సినిమా డిజాస్టర్ అయ్యింది. శ్రీ సింహ హీరోగా నటించిన ఈ సినిమా తర్వాత కావ్య సినిమాలకు గ్యాప్ తీసుకుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫొటో షూట్స్ తో ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా కావ్య తన ఇన్‌స్టాలో కొన్ని పిక్స్ షేర్ చేసింది. అందులో బ్లూ కలర్ ఆఫీస్ వేర్‌లో స్టన్నింగ్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. కొత్త సినిమా ఎప్పుడు అనౌన్స్ చేస్తావని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.